# 1

# విశ్వాసపు పునాదులు

## ఆలోచనలు మరియు నమ్మకముల ప్రాముఖ్యత

మనిషి తన మనసులో ఏమైతే ఆలోచిస్తాడో ఆ ఆలోచనలకు తగ్గట్టుగా ప్రవర్తిస్తాడు, అనగా తన హృదయతలంపులకు తగ్గట్టుగా నడుస్తాడు,  అనగా మన నమ్మకం మన గమ్యమవుతుంది.

### సిద్ధాంతము అనగా ఏమిటి ?

- ✓ సిద్ధాంతము అనగా బోధ, అది ఒక పద్ధతులు, సూత్రాలు.
- ✓ సిద్ధాంతము అనగా ఒక భావన లేఖ నమ్మకం దానిమీద ఒకడు తన జీవితమును కట్టుతాడు.
- ✓ ఒకరి నమ్మకం వారి మనస్సును, వారి వ్యక్తిత్వంను, వారి జీవన విధానమును, వారి జీవన వైఖరిని, వారి ప్రవర్తనను మార్చివేస్తుంది.
- ✓ మనుషులు ఆలోచించిన రీతిగా నడుస్తారు ఎందుకనగా వారు ఏమి చేస్తారో  తగు రీతిగా స్పందిస్తారు.

(మనిషి తాను స్పంధించు రీతి తాను ప్రేరేపించబడిన నమ్మకంను బట్టి ఉంటుంది)

- ✓ ప్రతి దేశము ఒక విభిన్న రీతిగా స్పందిస్తుంది ఎందుకనగా వారు విభిన్న మనస్తత్వాలను కలిగివున్నారు.

- ✓ నమ్మకము లేక సిద్ధాంతము ఒక మార్గము, అది మనలను ఒక గమ్యమునకు నడుపుతుంది, అందువలన ఒకని నమ్మకము వాని గమ్యముగా మారుతుంది.

**సామెతలు 4:26 మన మార్గములను సరాళము చెయ్యమని తెలియజేస్తుంది.**

సామెతలు 4:26-27

నీవు నడచు మార్గమును సరాళము చేయుము అప్పుడు నీ మార్గములన్నియు స్థిరములగును.

27 నీవు కుడితట్టుకైనను ఎడమతట్టుకైనను తిరుగకుము నీ పాదమును కీడునకు దూరముగా తొలగించు కొనుము.

- ✓ మనము ఏమి నమ్ముతామో అది మన వ్యక్తిత్వంను మలచి మన దిశను నిర్ణయిస్తాయి.

యిర్మీయా 6 : 16 లో మనము పురాతన మార్గములను(దేవుని సత్యమును) గూర్చి విచారణ చేయమని సెలవిచ్చుచున్నవి.

యిర్మీయా 6:16

యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు మార్గములలో నిలిచి చూడుడి, పురాతన మార్గములనుగూర్చి విచారించుడి, మేలు కలుగు మార్గమేది అని యడిగి  అందులో నడుచుకొనుడి, అప్పుడు మీకు నెమ్మది కలుగును. అయితే వారుమేము అందులో నడుచుకొనమని చెప్పు చున్నారు.

- ✓ మన నమ్మకం చాల ప్రాముఖ్యమైనది ఎందుకనగా అది మన నిత్యత్వంను నిర్ణయిస్తుంది, ఎందుకనగా అది మనలను పరలోకానికి గాని లేక నరకానికి గాని నడిపిస్తుంది.
- ✓ నిజమైన సిద్ధాంతము సత్యముతో నిండివున్నది, అది మనలను రక్షించటమేకాక మనలను వినువారిని కూడా రక్షింస్తుంది. ( 1 తిమోతి 4 : 16 )

"నిన్నుగూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగి యుండుము, వీటిలో నిలుకడగా ఉండుము; నీవీలాగుచేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు."

- ✓ అబద్ధ సిద్ధాంతము అసత్యముతో నిండివుంది; అది మనలను చెడగొట్టి కొరుకుడు పుండు వాలే తినివేసి చివరగా చంపివేస్తుంది. ( 2 తిమోతి 2:16 - 17 )

16 అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవై యుండుము. అట్టి మాటలాడువారు మరి యెక్కువగా భక్తిహీనులగుదురు.

17 కొరుకుపుండు ప్రాకినట్టు వారిమాటలు ప్రాకును, వారిలో హుమెనైయును ఫిలేతును ఉన్నారు;

- ✓ యేసు సిద్ధాంతమును బోధించెను, ఆయన తన బోధను తన తండ్రి యొద్దనుంచి పొందుకొనెను.

**యోహాను 7 : 16 - 17**

16 అందుకు యేసునేను చేయు బోధ నాది కాదు; నన్ను పంపినవానిదే.

17 ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనినయెడల, ఆ బోధ దేవునివలన కలిగినదో, లేక నా యంతట నేనే బోధించు చున్నానో, వాడు తెలిసికొనును.

**మత్తయి సువార్త 7 : 28 - 29**

28 యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు జనసమూహ ములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి.

29 ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలె కాక అధికారముగలవానివలె వారికి బోధించెను.

- ✓ మన జీవితము అపొస్తలులు, ప్రవక్తలు వేసిన పునాదిపై కట్టబడి వున్నాయి (వారు వ్రాసిన లేఖనములపై )

బైబిల్ వ్రాసిన వారు వారి సిద్ధాంతమును మనకు మూలరాయి అయిన క్రీస్తునుండి పొందుకున్నారు. ( **ఎఫెసీయులకు ౨ : ౨౦ , అపొస్తలులు ౨ : 4౨ )**

## తప్పుడు ఆలోచన యొక్క శక్తి.

క్రైస్తవునిగా మారిన తీవ్రవాది తన సాక్షములో ఎన్నో ఆసక్తి కరమైన విషయాలను తెలియజేశాడు.

Act ౯:1 సౌలు ఇంకను ప్రభువుయొక్క శిష్యులను బెదరించుటయును హత్యచేయుటయును తనకు ప్రాణాధారమైనట్టు ప్రధానయాజకునియొద్దకు వెళ్లి.

Act ౨౨:4 ఈ మార్గములోనున్న పురు షులను స్త్రీలను బంధించి చెరసాలలో వేయించుచు మరణమువరకు హింసించితిని.

- మనము చెడు తలంపు ఎంత అపాయకరమో ఇక్కడ చూడవచ్చు.
- పౌలు యేసుని కలువగా తాను మారుమనస్సు పొందాడు, తన మనస్సు సంపూర్ణముగా మారిపోయింది.
- మారుమనస్సు అనగా రిపెంటేన్స్ గ్రీకులో "మేటనోయ్" అనగా మనస్సును మార్చుట.
- పౌలు నూతనమైన మనస్సు గురించి అనుభవపూర్వకంగా ఎరిగి రోమా 1౨ :౨

Rom 12:2  మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.

# మన ధ్యానాలు లేక తలంపుల ప్రాముఖ్యత

మన సిద్ధాంతాలు, నమ్మకములు. ఉపాయములు , ధ్యానములు మరియు మాటలు ఒకే లక్షణం కలిగివున్నాయి అది ఇవన్నీ కనిపించనివి, ఇవి ఆత్మీయమై వున్నవి మన ఆత్మను ఒక వైపుకు తీసుకొని పోయే శక్తిని కలిగి వున్నవి , ఇవి మనలను దేవుని వైపుకు గాని లేక దేవునికి వ్యతిరేకంగా కానీ తీసుకొని పోతున్నాయి.

- ఎవరైనా ఒక క్రియ పారంభించక ముందు దానిని గూర్చి ఆలోచించి ఆ ఆలోచనకు ప్రాణం పోస్తారు.
- ఒకరు పాపము చేయక మునుపు ఆ పాపమును తలంచుకొని తద్వారా పాపములో పడుతారు.
- చాల సార్లు మన ఆలోచనలు దేవుని ఆలోచనలు కావు మన త్రోవలు దేవుని త్రోవలు కావు.

యెషయా 55 : 8

నా తలంపులు మీ తలంపులవంటిని కావు మీ త్రోవలు నా త్రోవలవంటిని కావు ఇదే యెహోవా వాక్కు.

- మనము తీసుకునే నిర్ణయాలు మంచివి చెడువి రెండు మన తలంపుల ప్రతిఫలాలే.

మన ఆలోచనలు మన మాటలుగా మారుతాయి - లూకా 6 : 45

Luk 6:45 సజ్జనుడు, తన హృదయమను మంచి ధననిధిలోనుండి సద్విషయములను బయ టికి తెచ్చును; దుర్జనుడు చెడ్డ ధననిధిలోనుండి దుర్విషయ ములను బయటికి తెచ్చును. హృదయము నిండియుండు దానినిబట్టి యొకని నోరు మాటలాడును.

- దేవుని వాక్యము వెలుగై యున్నది - కీర్తనలు 119 : 130

Psa 119:130 నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును అవి తెలివిలేనివారికి తెలివి కలిగించును

- ✓ నోటి మాటలు హృదయ ధ్యానములు

Psa 19:14 యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలును నా హృదయ ధ్యానమునునీ దృష్టికి అంగీకారములగును గాక.

- ✓ తన పొరపాట్లు కనుగొనగలవాడెవ్వడు? రహస్య ఆలోచనలనుంచి క్షమాపణ!

Psa 19:12 తన పొరపాటులు కనుగొనగలవాడెవడు? నేను రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నన్నునిర్దోషినిగా తీర్చుము.

## నరకములో వున్నవారు వారి వారి తలంపులను బట్టి అక్కడ వున్నారు.

- ✧ నరకములో వున్నవారు వారి అబద్ద నమ్మకమును బట్టి మరియు అబద్ద విశ్వాసము వలననే.
- ✧ నీవు మంచిగా జీవించు మంచిలో నడిపించు పరలోకానికి పోతావు.
- ✧ ఎవరికీ అన్యాయము చెయ్యకు అందరితో మంచిగా వుండు పరలోకానికి పోతావు.
- ✧ నేను నా జీవిత భాగస్వామికి దూరముగా వున్నాను కనుక దేవుడు నా ఒంటరి జీవితాన్ని అర్ధం చేసుకొని నా పాపాని క్షమిస్తాడు.
- ✧ దేవుని ప్రేమ నేను ఏమి చేసినను దూరము చేసికోదు.
- ✧ ఒక సారి రక్షించ బడిన తర్వాత పరలోకాని టికెట్టు దొరికినట్టే.
- ✧ కృపలో వున్నవారు పాపము చేసినను వారు చేయనట్టే ఎందుకనగా వారు చేసినవి, చేస్తున్నవి, చెయ్యబోతున్నవి క్షమించబడి వున్నాయి కనుక.

✧ ప్రేమై యున్న దేవుడు నరకానికి పంపడు.



## నిజమైన సిద్ధాంతము మరియు అబద్ద సిద్ధాంతము

✧ మనము ఇది వరకే సిద్ధాంతముల గురించి అధ్యయనము చేసాము, ఆలోచనలు, మాటలు ఆత్మీయము అని తెలిసికున్నాము.

✧ మన ఆలోచనలు, బోధలు, నమ్మకములు మన జీవితమును నిత్యత్వమునకు సిద్దపరుస్తాయి.

✧ మనము మంచి సిద్ధాంతమును (బోధను) కలిగి వున్నాయి, నిజమైన సిద్ధాంతము సత్య స్వరూపియైన ఆత్మ ద్వారా వచ్చును. - యోహాను 16 : 13

✧ అబద్ద సిదంతము (అబద్ద బోధ) భ్రమపరచు ఆత్మ ద్వారా వచ్చును.

- 1 యోహాను 4 : 6

✧ నిజ సిద్ధాంతము మనలో మంచి ఫలములను ఫలింపజేసి క్రీస్తు స్వరూప్యములోనికి నడిపిస్తాయి.

✧ అబద్ధ సిద్ధాంతము చెడు ఫలములను పాలింపజేసి లోకస్థులుగా, దైవ భయము లేనివారుగా చేస్తుంది.

✧ కొన్ని తప్పుడు బోధలు వినువారిని నరకానికి నడిపిస్తాయి.

✧ అందువలన ఒకరిని ఒకరు ప్రేమించిన చాలు సిద్ధాంతముయొక్క అవసరత లేదు అనుకొనుట మూర్కత్వము.

## లోతైన సత్యమును తిరస్కరించుటలో వున్న ప్రమాదము.

✓ ప్రాథమిక సత్యములను మాత్రమే ప్రేమించి లోతైన దేవుని జ్ఞనమును తిరస్కరించుట ప్రమాదకరం.

సామెతలు 1 : 22 లో జ్ఞ్యనమును మనమును వ్యతిరేకించకూడదని తెలియజేస్తుంది.

Pro 1:22 ఎట్లనగా, జ్ఞానములేనివారలారా, మీరెన్నాళ్లు జ్ఞానములేనివారుగా ఉండగోరుదురు? అపహాసకులారా, మీరెన్నాళ్లు అపహాస్యము చేయుచు ఆనందింతురు? బుద్ధిహీనులారా, మీరెన్నాళ్లు జ్ఞానమును అసహ్యించు కొందురు?

Pro 1:23 నా గద్దింపు విని తిరుగుడి ఆలకించుడి నా ఆత్మను మీమీద కుమ్మరించుదును నా ఉపదేశమును మీకు తెలిపెదను.

- ✓ జ్ఞానమును తిరస్కరించటం వలన విపత్తు వచ్చునని అప్పుడు దేవుడు మన మొరను ఆలకించడని సామెతలు 1 : 24 - 32 లో తెలియజేస్తుంది.
- ✓ లోతైన జ్ఞానమును విసర్జించుట, నిస్సారమైన వాక్యమును ప్రేమించుట దేవునికి అవమానము.

Hos 4:6 నా జనులు జ్ఞానములేనివారై నశించుచున్నారు. నీవు జ్ఞానమును విసర్జించుచున్నావు గనుక నాకు యాజకుడవు కాకుండ నేను నిన్ను విసర్జింతును; నీవు నీ దేవుని ధర్మ శాస్త్రము మరచితివి గనుక నేనును నీ కుమారులను మరతును.

- ✓ యేసే సత్యము ఆయనే జ్ఞానము, ఆయన జ్ఞానమును విసర్జించుట ఆయనను విసర్జించుటయే.
- ✓ చాలా సంఘములు ప్రాధమిక సత్యములను మాత్రమే ప్రేమిస్తూ లోతైన సత్యమును విసర్జిస్తున్నారు.
- ✓ లేవొదికయ సంఘము మాకు ఏ విషయములోను కొదువ లేదనుకున్నను , దేవుని వేరే అభిప్రాయము కలిగివున్నది.

ప్రకటన 3 : 17 - 18

Rev 3:17  నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలిన వాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునై యున్నావని యెరుగకనేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు.

Rev 3:18  నీవు ధనవృద్ధి చేసి కొనునట్లు అగ్నిలో పుటమువేయబడిన బంగారమును, నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు    తెల్లని వస్త్రములను, నీకు దృష్టికలుగునట్లు నీ కన్ను లకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను.

1 కొరింథీ 8 : 2

1Co 8:2  ఒకడు తనకేమైనను తెలియుననుకొని యుంటే, తాను తెలిసికొనవలసినట్టు ఇంకను ఏమియు తెలిసికొనినవాడు కాడు.

✓ ఈ దినములలో నిలకడగా ఉండాలంటే మనకు లోతైన జ్ఞానము కావలి

యెషయా 33 : 6

Isa 33:6  నీకాలములో నియమింపబడినది స్థిరముగా నుండును రక్షణ బాహుళ్యమును బుద్ధిజ్ఞానముల సమృద్ధియు కలుగును యెహోవా భయము వారికి ఐశ్వర్యము.

✓ ఇప్పుడు సిద్దపడేందుకు ఇష్టపడని వారు శ్రమలకాలములో కూలిపోతారు.

- ✓ అందువలను మనము సత్యమైన బోధలలో ఎదగాలి.

## నిజమైన సిద్ధాంతము కలిగి ఉండుటకు తాళపుచెవి - శుద్ధమైన , విధేయత కలిగిన హృదయము కలిగిఉండుట.

- ✓ స్పష్టత కలిగిన ఆత్మీయ మనస్సు కలిగివుండటం నీతిమంతులకు దేవుడిచ్చు బహుమానం.

**కీర్తనలు 111 : 10**

యెహోవాయందలి  భయము  జ్ఞానమునకు మూలము ఆయన శాసనముల ననుసరించువారందరు మంచి వివే  కము గలవారు. ఆయనకు నిత్యము స్తోత్రము కలుగుచున్నది.

- ✓ హృదయ శుద్ధి గలవారు దేవుని చూచెదరు, దేవునిలా చూచెదరు.

Mat 5:8 హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు.

- ✓ దేవుని చిత్తము ప్రకారము చేయు సేవకులు ఆయన సిద్ధాంతమును సరిగా చూచుకొనును.

Joh 7:16 అందుకు యేసునేను చేయు బోధ నాది కాదు; నన్ను పంపినవానిదే.

Joh 7:17 ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనినయెడల, ఆ బోధ దేవునివలన కలిగినదో, లేక నా యంతట నేనే బోధించు చున్నానో, వాడు తెలిసికొనును.

- ✓ గొప్ప తెలివి కలిగిన వారు సైతం బైబిల్ లోని ప్రాధమిక విషములను అర్ధము చేసుకోపోవుటకు గల కారణము వారి హృదయ స్థితి.
- ✓ సత్యమునకు విధేయత చూపిన ప్రతిసారి మన మనసులు పవిత్రపరచబడును.

1Pe 1:22 మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటము గాను ప్రేమించుడి.

- ✓ మనము ఏది వినుచున్నామో జాగ్రత్తగా చూచుకోవాలి.

Mar 4:24  మరియు ఆయనమీరేమి వినుచున్నారో జాగ్రత్తగా చూచుకొనుడి. మీరెట్టి కొలతతో కొలుతురో మీకును అట్టి కొలతతోనే కొలువబడును, మరి ఎక్కువగా మీ కియ్యబడును.

- ✓ మనము దేవుని ప్రతిసమయంలో వింటుండగా దేవుడు మనకు మరెన్నో సత్యాలను చూపిస్తాడు, దేవుని పట్టించుకోక పోయినయెడల దేవుడు మాట్లాడుట ఆపివేస్తాడు.

అప్పుడు ఒక వ్యక్తి ముందు ఎరిగిన సత్యమును కూడా పోగొట్టు కుంటాడు.

మార్కు 4 : 24 - 25

Mar 4:24  మరియు ఆయనమీరేమి వినుచున్నారో జాగ్రత్తగా చూచుకొనుడి. మీరెట్టి కొలతతో కొలుతురో మీకును అట్టి కొలతతోనే కొలువబడును, మరి ఎక్కువగా మీ కియ్యబడును.

Mar 4:25  కలిగినవానికి ఇయ్యబడును, లేనివానికి కలిగినదియు వానియొద్దనుండి తీసివేయబడునని వారితో చెప్పెను.

## అర్ధం కాని చీకటి మరియు గందరగోళం

## అవిధేయత యొక్క పర్యవసానమే.

దేవుడు ఇశ్రాయేలీయుల హృదయ కాఠిన్యతను బట్టి మరియు అపనమ్మకమును బట్టి గ్రహింపును దూరము చేసెను.

Deu 29:2 మోషే ఇశ్రాయేలీయులనందరిని పిలిపించి వారితో ఇట్లనెనుయెహోవా మీ కన్నులయెదుట ఐగుప్తు దేశమున ఫరోకును అతని సేవకులందరికిని అతని సమస్త జనము నకును చేసినదంతయు, అనగా

Deu 29:3 ఆ గొప్ప శోధనలను సూచకక్రియలను మహత్కార్య ములను మీరు కన్నులార చూచితిరి.

Deu 29:4 అయినను గ్రహించు హృదయమును చూచు కన్నులను విను చెవులను యెహోవా నేటివరకు మీకిచ్చి యుండలేదు.

✓ దుష్టులు గ్రహించలేరు కాని నీతిమంతులు గ్రహించెదరు

Dan 12:10 అనేకులు తమ్మును శుద్ధిపరచుకొని ప్రకాశమానులును నిర్మలులును అగుదురు. దుష్టులు దుష్ట కార్యములు చేయుదురు గనుక ఏ దుష్టుడును ఈ సంగతులను గ్రహింపలేకపోవును గాని బుద్ధిమంతులు గ్రహించెదరు.

యవ్వనస్తుడు ఒకసారి పాస్టర్ తో నేను విశ్వాసమును కోల్పోతున్నానని చెప్పి పాస్టర్ వద్దనుండి వాక్యము కోసం ఎదురు చేసెను కాని, పాస్టర్ మెల్లని స్వరంతో ఏమి చేస్తున్నావ్ ఈ మధ్య అని అన్నాడు.

## నిజమైన సిద్ధాంతము కలిగి ఉండుటకు వుండవలసినవి.

- ✓ విధేయత కలిగిన జీవితం:

వివేచన దేవుని బహుమానము, నీతిగా జీవించు బిడ్డల కివ్వబడినది.

Psa 97:11 నీతిమంతులకొరకు వెలుగును యథార్థహృదయులకొరకు ఆనందమును విత్తబడి యున్నవి.

- ✓ వాక్యమును రాసిన రచయిత దగ్గరికి చేరుట:

మనకు రచయిత తెలిస్తే ఆ పుస్తకము అర్ధమవుతుంది, యేసయ్యకు అతి సమీపస్థునిగా జీవించిన యోహాను యేసుని అప్పగించనున్న యూదాను గుర్తించెను.

(యోహాను 13 : 21 - 27) తర్వాత యోహానుకు ప్రకటన గ్రంధము ఇవ్వబడింది , సత్యము దేవుని మర్మములు ఆయనతో వున్న సంబంధాన్ని బట్టి వస్తాయి గుర్తించాలి.

- ✓ జ్ఞానము యొక్క తలపు చెవ్విని పొందుకొనుట:

దేవుని కొరకు ప్రతిష్టించబడిన వారికి దేవుడిచ్చునది, ఇది వాక్యమును విప్పునది మరియు ఒక దేవుడిచ్చు వారమై యున్నది.

Luk 24:45

అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచి

- ✓ దేవుని సేవకులను కలిగి ఉండటం :

దైవిక గురువులు మనకు సత్యమును సులువుగా గ్రహించుటకు సహాయపడతారు,

ఇథియోపియా నపుంసకునికి వాక్యము యొక్క అర్ధము చెప్పిన ఫిలిప్పు.

Act 8:30  ఫిలిప్పు దగ్గరకు పరుగెత్తికొనిపోయి అతడు ప్రవక్తయైన యెషయా గ్రంథము చదువుచుండగా వినినీవు చదువునది గ్రహించుచున్నావా? అని అడుగగా

Act 8:31  అతడు ఎవడైనను నాకు త్రోవ చూపకుంటే ఏలాగు గ్రహింపగలనని చెప్పి, రథమెక్కి తనతో కూర్చుండమని ఫిలిప్పును వేడు కొనెను.

- ✓ చదువుటకు సిద్దపడుట, సోమరులను జ్ఞానమును పొందుకొనుటకు ఇష్టపడని వారిని దేవుడు ఆశీర్వదించెను.

మనము మన జీవితమును గూర్చియు మరియు మన సిద్ధాంతమును గూర్చియు జాగ్రత్త కలిగివుండాలి అని తెలియ జేస్తుంది.

1Ti 4:16  నిన్నుగూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలుకడగా ఉండుము; నీవీలాగుచేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు.

దేవుడు జ్ఞ్యమును సంపాదించుకొని వారిని ఆశీర్వదిస్తాడు, సొలొమోను జ్ఞానమును పొందుకొని వున్నను, తాను చదువుటకు ఇష్టపడెను.

Ecc 12:9  ప్రసంగి జ్ఞానియై యుండెను అతడు జనులకు జ్ఞానము బోధించెను; అతడు ఆలోచించి సంగతులు పరిశీలించి అనేక సామెతలను అనుక్రమపరచెను.

Ecc 12:10  ప్రసంగి యింపైన మాటలు చెప్పుటకు పూనుకొనెను, సత్యమునుగూర్చిన మాటలు యథార్థభావముతో వ్రాయుటకు పూనుకొనెను.

Ecc 12:11  జ్ఞానులు చెప్పు మాటలు ములుకోలలవలెను చక్కగా కూర్చబడి బిగగొట్టబడిన మేకులవలెను ఉన్నవి; అవి ఒక్క కాపరివలన అంగీకరింపబడినట్టున్నవి.